క్లుప్తంగా

నేతాజీ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక


కుమారస్వామి


చిరంజీవి

ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో నేతాజీ యువజన సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా గాలి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా కన్నెబోయిన చిరంజీవి, కోశాధికారిగా బైరబోయిన కట్టమల్లు, సహాయ కార్యదర్శిగా ఊడుగుల కుమారస్వామి, ప్రచార కార్యదర్శిగా జంగిలి రమేశ్, సలహాదార్లుగా కూస కుమార్, యాక స్వామి, సభ్యులుగా రమేశ్, రాజు, రంజిత్, రాజు, మల్లారెడ్డి ఎన్నికయ్యారు.

ఆలయ ప్రధాన అర్చకుడికి సన్మానం



గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలి గ్రామంలోని శ్రీనాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు, జ్యోతిష్య శాస్త్ర పండితుడు సముద్రాల సుదర్శనాచార్యులును గ్రామస్తులు మంగళవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. సుదర్శనాచార్యులుకు అమెరికాలోని ఫ్లోరిడా విశ్వవిద్యాలయం నుంచి జ్యోతిష్య శాస్త్రం (హస్తముద్రికా శాస్త్రం)లో పీహెచ్‌డీ సీటు రావడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, మరియపురం ఉపసర్పంచ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి...

పర్వతగిరి : మండలంలోని గోపనపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు పుచ్చ కుమారస్వామి ఇటీవల బదిలీ కాగా ఆయన్ను మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ మేరకు హైస్కూల్ హెచ్‌ఎం జంపాల లింగమూర్తి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కుమారస్వామిని నోడల్ అధికారితోపాటు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం భిక్షపతి, సర్పంచ్ పంజ మహేశ్, ఎంపీటీసీ సూర రమేశ్, ఎస్‌ఎంసీ చైర్మన్లు కుమారస్వామి, రజిత శాలువా కప్పి, మెమొంటో అందజేసి సత్కరించారు. అనంతరం లింగారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజ మన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్, వి.వాసవి, జి.రమేశ్, అబ్దుల్ గఫార్, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్‌కుమార్, ఎం.దామోదర్, కరుణాకర్, కె.శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి అభినందనలు



నర్సంపేట : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గంట రవికుమార్‌ను ఆ పార్టీ పట్టణ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రవికుమార్‌ను కలిసిన వారిలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, పార్లమెంటరీ నియోజకవర్గ కోకన్వీనర్ రాంచందర్‌రెడ్డి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్, బీజేవైఎం అధ్యక్షుడు గూడూరు సందీప్, నాయకులు కోమాండ్ల సప్తగిరి, సామల ప్రవీణ్, కూరమళ్ల పృథ్వీరాజ్, చిలువేరు అన్వేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



నర్సంపేట : నర్సంపేట ఆర్టీసీ డిపో నుంచి కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ డిపోలోని అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడారు. కొండాపూర్‌కు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం నెలకొందని చెప్పారు. నర్సంపేట డిపో నుంచి ఆసరవెల్లి వరకు బస్సు నడుస్తున్న క్రమంలో అక్కడి నుంచి కొండాపూర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సమట వర్షన్, కే.నాగరాజు, రామకృష్ణ, ఎల్.రాజు, వెంకటేశ్, శివమణి, మల్లయ్య, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ స్ఫూర్తిని కొనసాగించాలి

సంగెం : దేశ సేవే జీవిత లక్ష్యంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అడుగు జాడల్లో యువత ముందుకు సాగాలని యూత్ నాయకుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి కోరారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని మొండ్రాయి గ్రామంలోని ఆయన విగ్రహానికి పురుషోత్తంరెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పురుషోత్తంరెడ్డి మాట్లాడారు. నేతాజీ స్వపరిపాలన కోసం ఆంగ్లేయులను ఎదిరించడానికి ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి భారతీయ సైనికుల్లో స్వాతంత్రకాంక్షను రగిలించారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర మహోన్నతమని చెప్పారు. ఆయన స్ఫూర్తితో యువత దేశ సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనకటి రాణిమొగిలి, ఉపసర్పంచ్ పెండ్లి శారద కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కద్దూరి సంపత్, నాయకులు మడత కేశవులు, దామెరుప్పుల చంద్రమౌళి, కక్కెర్ల వీరస్వామి, శేషాద్రి, వార్డు సభ్యులు స్వామి, ప్రశాంత్, కుమారస్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


సంగెం:విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఖానాపురం : కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ శృతి

ధర్మారావుపేటలో..

ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్ హాజరై నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి మాట్లాడారు. సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఎంజేపీ గురుకుల విద్యాలయలో..

దుగ్గొండి: మండలంలోని గిర్నిబావి ఎంజేపీ గురుకుల విద్యాలయంలో నేతాజీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేశ్, సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, సమత, కోటి, కిరణ్, బషీర్, రమేశ్, కృష్ణమూర్తి, వీరేందర్, లక్ష్మణ్, సునిత, అనిత, ప్రేమలత పాల్గొన్నారు.


దుగ్గొండి: నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ దేవేందర్

‘గొల్లకురుమలకు అండగా ఉంటా’


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ నరేశ్‌రెడ్డి

నర్సంపేట : గొల్ల కురుమలకు అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భరోసా ఇచ్చారు. తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో నాయకులతో కలిసి మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రెండో విడత కింద నగదు బదిలీ ద్వారా గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పారు. జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ కోసం గొల్ల కురుమలు డీడీలు అందజేసి ఎదురుచూస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, జిల్లా కోశాధికారి బొడ్డు రవి, మండల అధ్యక్ష, కార్యదర్శులు భాషబోయిన శ్రీను, జక్కుల మల్లేశ్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల రవి, సంచారి కుమారస్వామి, లింగన్న, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మోకుదెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ

గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎక్సైజ్ కార్యాలయంలో ఆ శాఖ సీఐ నరేశ్‌రెడ్డి ఆవిష్కరించారు. మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ మాట్లాడుతూ తాటి చెట్లపై నుంచి పడి గాయపడిన, చనిపోయిన వారికి సంబంధించిన ఎక్స్‌గ్రేషియా ఆర్నెళ్లుగా రావడం లేదన్నారు. గీత కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై రాజేశ్వరి, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్‌గౌడ్, సలహాదారు రామగోని సుధాకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

‘సఖి’పై మహిళల్లో చైతన్యం కీలకం


నల్లబెల్లి : సమావేశంలో మాట్లాడుతున్న శ్రీలత

నల్లబెల్లి : సఖి కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై మహిళల్లో చైతన్యం కీలకమని నిర్వాహకురాలు శ్రీలత తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన వీఓఏల సమావేశంలో శ్రీలత మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల, బాలికల రక్షణ కోసం అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. గృహహింస, లైంగిక వేధింపులు, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు, బాలికలకు అండగా నిలిచేందుకే ప్రభుత్వం సఖి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. సఖి కేంద్రంలో కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి, పోలీస్, న్యాయ, వైద్య, తదితర సహాయాలు అందుతాయని చెప్పారు. సమస్యల్లో ఉన్న మహిళలు, బాలికలు డయల్ 181, 100 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలని చెప్పారు. సమావేశంలో డీపీఎం భవాని, ఏపీఎం సునిత, కౌన్సిలర్ సుధ, తదితరులు పాల్గొన్నారు.

వివక్ష పాటించొద్దు

దుగ్గొండి : తల్లిదండ్రులు బాలికలను పెంచడం వివక్ష పాటించొద్దని సఖి కేంద్ర నిర్వాహకురాలు శ్రీలత కోరారు. మహిళల రక్షణ చట్టాలపై మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. బాలబాలికలు ఒక్కటే అన్న రీతిలో వారిని పెంచాలని ఆకాంక్షించారు. ఈ దిశగా మహిళ సంఘాల ప్రతినిధులు, వీఓఏలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. గృహహింస, బాల కార్మికులు, బాల్య వివాహాల చట్టాల గురించి వివరించారు. సమస్యల్లో ఉన్నప్పుడు మహిళలు, బాలికలు 181, 100 నంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలను బాధితులు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం భవాని, ఏపీఎం రాజ్‌కుమార్, సఖి కేంద్రం ప్రతినిధి సుధ, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, వీఓఏలు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం



నల్లబెల్లి: మండలంలోని బజ్జుతండా శివారు చిన్నతండాకు చెందిన వివాహిత అదృశ్యమైనట్టు ఎస్సై సైనాల నగేశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చిన్న తండాకు చెందిన నూనావత్ శాంత కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ఖాసింతో గొడవపడి ఇటీవల పుట్టింటికి వెళ్లింది. ఈనెల 20న రాత్రి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా బయటికి వెళ్లిన శాంత తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. శాంత తల్లి బానోత్ వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వేంకటేశ్వర ఆలయంపై దుష్ప్రచారం

- జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి


సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతి

నెక్కొండ : భూపాలపల్లి జిల్లా మంజూరునగర్‌లో నిర్మించిన శ్రీవేంకటేశ్వర ఆలయం పట్ల అధికార పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా గతంలో మొక్కుకున్న మేరకు ఆమె చేపట్టిన పాతయాత్ర నాల్గో రోజుకు మండలానికి మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆమెకు ఆ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర జ్యోతి మాట్లాడారు. మంజూరునగర్‌లోని శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణం పూర్తి అయితే తిరుమతి తిరుపతి వెంకన్న సన్నిధికి కాలి నడకన వస్తానని తాను మొక్కుకున్నట్టు తెలిపారు. ఈ క్రంలోనే ఆలయ నిర్మాణంలోనూ, పాద యాత్రలోనూ అధికార పార్టీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకుల ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలను కోరారు. కులమతాలకు అతీతంగా తన పాదయాత్రకు ఘనస్వాగతం పలకడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాగా గండ్ర జ్యోతి కాళ్లకు బొబ్బలు వచ్చి స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో మండల కేంద్రంలో విశ్రాంతి తీసుకున్నారు. సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



వర్ధన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్, ఇస్లావత్ కల్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలోని బృందం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా సమీర్, కల్యాణ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతుల్లేవని, మధ్యాహ్న భోజనానికి నిధులు సరిపోవడం లేదని చెప్పారు. ‘మన ఊరు–మన బడి’ కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని, స్కావెంజర్లను నియమించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అభిరామ్, చందు, నరేష్, లత, మానస, శిరీష తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి


శిక్షణ పొందుతున్న మహిళలతో అధికారులు

వర్ధన్నపేట: స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి రాంనర్సయ్య తెలిపారు. మండలంలోని నల్లబెల్లి, ఇల్లంద గ్రామాల్లో మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు. కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా ఇస్తున్న శిక్షణను మహిళలు వినియోగించుకుని ఉపాధి పొందాలని సూచించారు. కుట్టు శిక్షణలో మెళకువలు నేర్చుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని చెప్పారు. కృషి విజ్ఞాన్ కేంద్ర గృహ విజ్ఞాన పరిశోధకురాలు డాక్టర్ అరుణ్‌జ్యోతి మాట్లాడుతూ మహిళలకు వారం రోజులపాటు కుట్టు శిక్షణ ఇవ్వడంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు, సలహాలు అందించినట్టు చెప్పారు. కార్యక్రమాల్లో యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రాజేందర్ రాథోడ్, నల్లబెల్లి ఆదర్శ సామాజిక ప్రగతి యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన అవసరం


ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్

వర్ధన్నపేట : సమాజంలోని ప్రతీఒక్కరికి ఆన్‌లైన్ మోసాలపై అవగాహన అవసరమని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్‌ఫోన్ ద్వారా కొందరు వ్యక్తులు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడి దర్జాగా దోచుకుంటున్నారని తెలిపారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి సమాచారం అడిగి క్షణాల్లో ఖాతాలో ఉన్న డబ్బును దోచుకుంటున్న ఘటనలో చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. అపరిచితులకు ఓటీపీ, ఇతర సమాచారం ఇవ్వద్దని తెలిపారు. తెలియని లింక్‌లు, వెబ్‌సైట్లు ఓపెన్ చేయవద్దన్నారు. ఆన్‌లైన్‌లో డబ్బులు పోగొట్టుకున్నా, మోసానికి గురైనా పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం


నెక్కొండ : పనులను ప్రారంభిస్తున్న రంజిత్‌రెడ్డి


గీసుకొండ : పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

నెక్కొండ: రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తోందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అప్పల్‌రావుపేట ఊర చెరువు కట్ట, మత్తడి పనులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఊర చెరువు కట్ట, మత్తడి క్రాష్ ఎఫెక్ట్‌తో దెబ్బతిన్న క్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.25 లక్షలతో చెరువును అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. గతంలో చేపట్టి మిగిలిపోయిన చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, సర్పంచ్ వడ్డె రజిత, నాయకులు కుసుమ చెన్నకేశవులు, రాచకొండ రఘు, వైనాల అశోక్, మచ్చ వీరన్న, తిప్పని రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

గీసుకొండ : మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో 14వ ఫైనాన్స్ నిధుల నుంచి ఎంపీపీ కోటా కింద మంజూరైన రూ.4 లక్షలతో చేపట్టిన సైడ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను ఎంపీపీ బీమగాని సౌజన్య మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా, సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకతి నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంపూర్ణ నివారణే ధ్యేయం



అవగాహన కల్పిస్తున్న అధికారులు

- ఎస్‌బీఎం డైరెక్టర్ సురేశ్‌బాబు

పర్వతగిరి : ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నివారించడమే ధ్యేయంగా ప్రతీఒక్కరు ముందుకు సాగాలని ఎస్‌బీఎం డైరెక్టర్ సురేశ్‌బాబు కోరారు. మండలంలోని గ్రామాల్లో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేలా ఎంపీడీఓ చక్రాల సంతోశ్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్ సంకల్పంతో పని చేస్తున్నారని చెప్పారు. మండలంలోని 33 గ్రామాల్లో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసి ప్రజలు ప్లాస్టిక్‌ను నిషేధించేలా చొరవ చూపుతున్నారని తెలిపారు. మండలంలోని గ్రామాలను మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థలో మోడల్ గ్రామాలుగా ప్రకటించినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లక్కమారికాపు సంఘం కమిటీ ఎన్నిక


నర్సింహారెడ్డి

దుగ్గొండి: మండల కేంద్రంలో లక్కమారికాపు సంఘం మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొగర్రాయికి చెందిన ఆవుల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల యుగంధర్, ఉపాధ్యక్షుడుగా ఊరటి లింగారెడ్డి, కోశాధికారిగా కొనకటి లింగమూర్తి, సహాయ కార్యదర్శిగా పొన్నాల ప్రతాప్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా యార శ్రీనివాస్, సింగిరెడ్డి రాజు, గౌరవ అధ్యక్షుడిగా ఏడాకుల ఉమా మహేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఏడాకుల మల్లారెడ్డి, ఊరటి రవి, మహిపాల్‌రెడ్డి వ్యవహరించారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచడమే లక్ష్యం


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

చెన్నారావుపేట : విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో చెకుముఖి పరీక్ష నిర్వహిస్తున్నట్టు సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ స్కూల్‌లో జేవీవీ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో చెకుముఖి పరీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువును ఇష్టపడి చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులు మండల స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో మేడి రమేశ్‌గౌడ్, జక్కుల జగదీశ్వర్, విష్ణు, వల్ల వేణు, గణేశ్, కళ్యాణ్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

నర్సంపేట : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉద్యోగ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. తొలుత ఎమ్మెల్యేకు ఉద్యోగ ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోనబోయిన రవిచంద్ర, నర్సంపేట మండల అధ్యక్షుడు పాత శాంప్రసాద్, కోశాధికారి గోపాల్‌రావు, మండల అధ్యక్షులు బానోతు వెంకన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ జనార్దన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేయూత అందించారు. మృతుడి కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో గ్రామంలోని మహిళా సంఘం భవనంలోని ఓ గదిని తాత్కాలికంగా కేటాయించాలని ఆదేశాలివ్వడంతో కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ఖర్చుల కోసం ఎమ్మెల్యే రూ.5 వేలు, బియ్యం, ఇతరత్రా వస్తువులను సమకూర్చారు. బాధిత కుటుంబానికి సొంత ఇల్లు కట్టిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, తీగల సాయిలు, బండి కుమార్, దొనగాని నారాయణ, మునిత, వెంకటచారి, బన్నా, రవినాయక్, బండపల్లి శ్రీనివాస్, సాయిలు, బండి రాజేంద్రప్రసాద్, వేల్పుల యాకయ్య, గారె సురేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

వర్ధన్నపేట : ఎన్నికల సందర్భంగా రైతులకు, కూలీలకు, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద రవి కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం తహసీల్దార్ విజయసాగర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం రవి మాట్లాడారు. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు రూ.2 లక్షల పంట రుణం మాఫీ, ఎకరాకు రూ.15 వేల సాయం, పంటలకు బోనస్‌గా క్వింటాకు రూ.500 అందించడంతోపాటు వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందించాలని, ఇతర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 45 రోజులు గడచినా ఇప్పటివరకు రైతులకు, కూలీలకు, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, కిరణ్, భిక్షపతి, గణేశ్, నాగయ్య, నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] Chennuri Anjali, W/o. Chennuri Venkateshwarlu R/o. H.No. 3-142, Gudiwada Chowrasta, Palakurthy, Jangaon [illegible]

Shedule: Doc No: 4849/2019, Open plot No's 6(182-88 Sq.yds) & 7 (200.00 Sq.Yds) admeasuring 382-88 Sq. Yds, equivalent to 320-12 Sq. mts out of survey No. 118/1/2, of punnelu Revenue Village, Situated at Punnel Village, Inavolu Mandal, Warangal (Urban) District, within the registration District Warangal, in the jurisdiction of sub registar office, Warangal (fort) and bounded as under North: Land of others, South: Open plot No. 5, East: Land of others, West: 25 feet wide Road.

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc. L.L.B.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon, Cell: 9848430926

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309
పి. చంద్రశేఖర్ (A.C.O) : 8074606274